రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



### పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్ మరియు రామంతాపూర్ నందు 2023-24 సంవత్సరానికి ఒకటవ తరగతి ప్రవేశాల కొరకు గిరిజన బాల బాలికల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని జిల్లా విద్యాధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలే అభ్యర్థి యొక్క తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీన ప్రాంతాలలో రూ.1లక్ష 50వేల పట్టణ ప్రాంతాలలో రూ.2లక్షల లోపు ఉండవలేను అన్నారు. ఒక కుటుంబ నుండి ఒక విద్యార్థికి మాత్రమే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ క్రింద అవకాశం కల్పించబడును అని పేర్కొన్నారు. దరఖాస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గిరిజన అభివృద్ధి కార్యాలయంలో తేది 21 నుండి 29 వరకు సాయంత్ర 5గంటలలోపు దరఖాస్తులు స్వీకరించబడుతాయని పేర్కొన్నారు. అభ్యర్థి పుట్టిన తేది 1-1-2017 నుండి 31-12-2017 మధ్య కాలంలో జన్మించి ఉండలాని పుట్టిన తేది కులం, మరియు నివాసం, ఆదాయం ధృవీకరణ పత్రాలను జతపర్చాలని లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడను అని మరిన్ని వివరాలకు కోసం ఫోన్ నెం 8639388553-9908598481కి సంప్రదించలని కోరారు.

## రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి

**-విద్యాశాఖ మంత్రి**
**పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపు**


జిల్లాలోని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో నిర్వహించిన సమేవేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్దంగా ఉండాలని, నియోజకవర్గ స్థాయిలో ఆత్మీయ సమ్మేళనాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లాకు చేందిన బిఆర్ఎస్ పార్టీకి ఏమ్మేల్యేలు, శాసన మండలి సభ్యులు జిల్లా పరిషత్ చైర్మన్ అనితారెడ్డిలతో ప్రతేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 25న తేదిన అన్ని నియోజకవర్గాల్లో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల వరకు ప్రజల్లోనే ఉండేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో ఆత్మీక సమ్మేళనాలను అట్టహాసంగా నిర్వహించాలన్నారు. సమ్మేళనాలలో క్యాడర్‌లో నూతన జోష్ వచ్చిందని, పార్టీ క్యాలేండర్ ప్రకారం సూచించిన కార్యక్రమాలు చేపడుతు ముందుకువెళ్లాలన్నారు. జిల్లాలోని లక్షలాది మంది పార్టీ శ్రేణులను మరింతగా చైతన్య పరిచేలా విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో పార్టీనిమరింత ముందుకు తీసుకుపోవడానికి కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబందసంఘాల నాయకులు నామినేటెడ్ సభ్యులు పాల్గోని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ అరికెపూడి గాంధీ, జిల్లా పార్టీ అద్యక్షుడు ఇబ్రహింపట్నం ఏమ్మేల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ అనితారెడ్డి, పార్టీ సమన్వయ సభ్యుడు రమణ, ఎమ్మెల్సీ వాణిదేవి, దయానంద్, ఏమ్మేల్యేలు జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్, కాలే యాదయ్య, డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల క్రిష్ణారెడ్డి పాల్గోన్నారు.

## జిప్సం కర్మాగారాన్ని సీజ్ చేసిన అధికారులు


జిప్సం కర్మాగారాన్ని సిజ్ చేసిన అధికారులు

**తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** తాండూరు మండలం గుంతబాస్పల్లి సమీపంలో ప్రజల ప్రాణాలకు హానికరంగా మారిన జిప్సం కర్మాగారాన్ని అధికారులు సీజ్ చేశారు. గురవారం కాలుష్య నియంత్రణ, రెవెన్యూ అధికారులు తనిఖీలు చేసి కర్మాగారాన్ని సీజ్ చేశారు. గ్రామ శివారులో కొనసాగుతున్న జిప్సం కర్మాగారం నుండి వెదజల్లుతున్న కాలుష్యం ప్రజల ప్రాణాలకు హానికరంగా మారిందని గ్రామ సర్పంచ్ జగదీష్, గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. ప్రజల ప్రాణాలకు హానికరంగా మారిన కర్మాగారాన్ని మూసి వేయాలని కర్మాగారం గేట్ ముందు బైటాయించి నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు కాలుష్య నియంత్రణ అధికారులకు, మానవ హక్కుల సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన అధికారులు గత ఫిబ్రవరిలో తనిఖీలు చేశారు. గత మార్చిలో కర్మాగారంను సీజ్ చేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, కర్మాగారం ప్రతినిధులు మూసి వేయకుండా అలాగే కొసాగించడంతో కరణ్‌కోట్ పోలీసులకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువరం తాండూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బలరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఇంజనీర్ సద్దార్థతో కలిసి జిప్సం కర్మాగారాన్ని సందర్శించి సీజ్ చేశారు.

### మూడవ రోజు ప్రశాంతంగా కొనసాగిన ఎమ్మెల్యే కార్యక్రమాలు

**బషీరాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పల్లె పల్లెకు పైలెట్ కార్యక్రమం మూడవరోజు ప్రశాంతంగా కొనసాగింది. బషీరాబాద్ మండల పరిధిలోని మంతన్ గౌడ్, మంతన్ గౌడ్ తాండ, బషీరాబాద్, పరుష నాయక్ తాండ, తౌర్యనాయక్ తాండ, కొర్విచెడ్, కొర్విచెడ్ ఘని, మసాన్ పల్లి, బద్లాపూర్, ఖాశీంపూర్, మల్కన్గిరి, రెడ్డి ఘనపూర్, మంతట్టి గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఒక్కొక్క గ్రామానికి 50లక్షల నిధులతో పాటు ప్రత్యేక నిధులను మూంజురు చేస్తానన్నారు. ఈ సందర్బంగా ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాము నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రామి రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీశైల్ రెడ్డి, రాజు రెడ్డి, మంతన్ గౌడ్ సర్పంచ్ సత్యమ్మ, బషీరాబాద్ సర్పంచ్ ప్రియాంక, కొర్విచెడ్ సర్పంచ్ శోభారాణి, రెడ్డిఘనపూర్ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, కొర్విచెడ్ ఎంపిటిసి వడ్డే శ్రీనివాస్ యువ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**-మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్**
**-తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన మహా ధర్నా**
**-శామీర్‌పేట గ్రామం నుంచి మండల కార్యాలయం వరకు ర్యాలీ**


శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన సిపిఐ నాయకుల ధర్నా, పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు

**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు ధర్నా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శామీర్‌పేట గ్రామంలోని మహాత్మాగాంధీ విగ్రహం నుంచి మండల కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వరకు సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఆ తరువాత మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా జరిగింది. ఈ సందర్బంగ పాల్గొన్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంకు వ్యతిరేకంగ నిర్ణయాలు చేస్తూ కార్పోరేట్ సంస్థలకు దేశ సంపద అందజేసే యత్నం చేస్తున్నట్లు విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను ఆదుకోవాలని ఇళ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సూచించారు. అర్హులైన పేదలకు న్యాయం చేయాలన్నారు. బొమ్మరాసిపేట్, అంతాయిపల్లి గ్రామాల్లో భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మించుకోవటానికి 6లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. దళితులకు దళితబంధు ఇవ్వాలని, ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. అంతాయిపల్లిలో సర్వేనెంబరు 27లో 52 ఎకరాలు 20గుంటల భూములను కోల్పోయిన ఎస్సీ, బిసి రైతులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, సర్వేనెంబరు 133లో ఇండ్ల స్థలాలకు భూమిని కేటాయించాలన్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు, శిఖం భూములు కబ్జాలు కాకుండ చూడాలని డిజి సాయిలుగౌడ్ డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల ఆర్జీలను తహసీల్దార్ సత్యనారాయణకు అందజేయటం జరిగిందని, న్యాయం జరిగే విధంగ సిఫార్సు చేస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు. ఆ తరువాత మండల తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నాయకులు సిహెచ్ దశరథ, ఎన్. నర్సింహ్మ, జంగయ్య, మండల, గ్రామ నాయకులు డి.భూమయ్య, ఎం.అనిత, కె.కుమార్, జీవన్, ప్రదీప్, పి.రాజు, అంజమ్మ, టి.శ్యామల, ఫతిన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అందరికి వైద్యం అందేలా శ్రద్ధ తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఆరోగ్య శ్రీ కింద ఎక్కువ మందికి వైద్యం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వైద్య అధికారులకు సూచించారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ...నిరుపేదలైన ప్రజలు ఆరోగ్యశ్రీని వినియోగించుకొని మెరుగైన వైద్యాన్ని పొందేలా చర్య తీసుకోవాలని సూచించారు. డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా నెలకు 60 నుండి 70 మంది వరకు డయాలసిస్ చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న కలెక్టర్ వారికి ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యపై కలెక్టర్ ఆరా తీయగా నెలకు సుమారు 200 ప్రసవాలు జరుగుతాయని వైద్యాధికారులు తెలిపారు. జియో అటెండెన్స్‌ను వినియోగిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లల ఓపిడి, అమ్మ ఒడి, లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, వంటగదులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా దయాగ్నోస్టిక్ సెంటర్, ఎక్స్‌రే అధునాతన సాంకేతిక వైద్య పరికరాలు ఉన్నందున ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచిస్తూ, ఆసుపత్రి నిర్వహణపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. వైద్య కళాశాలలో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్య కళాశాల ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగమణి, ఆరోగ్య శ్రీ జిల్లా ఇన్‌చార్జీ వీరేశం, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్-ఉల్-ఫిత్రను ఘనంగా జరుపుకోవాలి

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**- మైనార్టీ సోదరీమణులకు కాంగ్రెస్ రంజాన్‌తోఫా**


ముస్లీం సోదరీమనులకు రంజాన్ తోఫాలను అందజేస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

**షాద్‌నగర్, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త) :**
పరమపవిత్రమైన దివ్య ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలోనే అవతరించిందని, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండగ, ఈ రంజాన్‌కు మరో పేరే ఈద్ – ఉల్ – ఫిత్ర అని అంటారని, ఈ ఇలాంటి పండగను జరుపుకోవడానికి ముస్లీం సోదరులు నెల రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్దలతో ఉపావాసాలు చేయడం జరుగుతుందని, వారందరూ ఎంతో వైభవంగా రంజాన్ ను జరుపుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బాబర్‌ఖాన్ నివాసం నందు, పటేల్ రోడ్డు, చటాన్‌పల్లి రాంనగర్ కాలనీల్లో రంజాన్ పండగను పురస్కరించుకొని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ రంజాన్ తోఫాలను మైనార్టీ సోదరీమనులకు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ప్రతి పండగ మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తుంటాయని, పండగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుందని ఆయన అన్నారు. అత్యంత పవిత్రమైన ఈ రంజాన్‌ను ప్రతి మైనార్టీ సోదరులు ఎంతో వైభవంగా జరుపుకోవాలనే ముఖ్యఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్‌తోఫాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య పండగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఇదే విధంగా మున్సిపల్ పరిధిలో 3 వేల మందికి, నియోజకవర్గంలో 2వేల మందికి రంజాన్ తోఫాలను అందజేస్తామని ఆయన తెలిపారు. అనంతరం పలువురు ముస్లీం మహిళలు వీర్లపల్లి శంకర్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, అందె మోహన్, ముబారక్ అలీఖాన్, చించోడ్ అనంతం, మసుద్ ఖాన్, ఖదీర్, మాదవులు, మన్నె రవి, లింగారెడ్డిగూడ ఆశోక్, చించోడ్ శ్రీధర్, శర్ఫుద్దీన్, శ్రీనునాయక్, నర్సింలు, ఆంజనేయులు, ముస్లీం సోదరసోదరీమనులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టరేట్‌లో సిపిఆర్‌పై శిక్షణా తరగతులు


మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సిపిఆర్ శిక్షణా తరగతులను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిది ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సిపిఆర్‌పై శిక్షణా తరగతులు నిర్వహించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సిపిఆర్‌పై శిక్షణ తరగతులు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగ చేపట్టిన సిపిఆర్‌పై అవగాహన, శిక్షణ తరగతులను నిర్వహించారు. అకస్మాత్తుగా గుండె పోటు వచ్చి స్పృహ లేకుండా పడిపోయిన వారికి సిపిఆర్ ఎలా చేయాలో అనే అంశంపై శిక్షణ తరగతులలో నేర్పించిన సిపిఆర్ నిపుణులు పలువురికి అవగాహన కల్పించారు. దీనిని జిల్లా అదపపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పాల్గొని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, కలెక్టరేట్ ఎఒ వెంకటేశ్వర్లు, వైద్యులు, సిబ్బంది, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలలో జరిగే పరీక్ష ఏర్పాట్లు పూర్తి

**-శంకర్‌పల్లి పాఠశాల ప్రిన్సిపాల్ జయమ్మ**

**మొయినాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విటిజి సెట్ 2023,2024 వ సంవత్సర 5వ తరగతీ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23, న రాష్ట్రవ్యాప్తంగా జరగనుండగా గురుకుల పాఠశాల శంకర్‌పల్లి పాఠశాలలోని ప్రవేశ పరీక్ష సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు, ప్రిన్సిపాల్ జయమ్మ, ఓ ప్రకటనలో తెలిపారు, ఆమే వార్త పత్రికతో మాట్లాడుతూ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల 5వ తరగతి ప్రవేశపరీక్ష 2023 అదివారం ఉందని, శంకర్‌పల్లి గురుకుల పాఠశాలలో మొయినాబాద్ మండలం చిల్కూర్ రెవెన్యూలో పోలీస్టేషన్ ప్రక్కన మొయినాబాద్ తహశీల్దార్ కార్యాలయం వెనకాల ఉన్నట్లు, తెలిపారు, అడ్రస్‌ల కోసం విద్యార్థులు, వారి తల్లీ, దండ్రులు ఇట్టి విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు, శంకర్‌పల్లి గురుకుల పాఠశాల యొక్క అడ్రస్ మొయినాబాద్ మండలంలో ఉన్నట్లు, తెలిపారు, పరీక్ష సమయం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడునని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఒక గంట ముందే చేరుకోవాలని తెలిపారు, విద్యార్థులు వచ్చేటప్పుడు, హాల్‌టిక్కెట్, ఆధార్ జిరాక్స్ విధిగా వెంట తీసుకోని రావాలని తెలిపారు, ముందస్తుగా అడ్రస్ కోసం తెలుసుకోవాలని, పరీక్ష కోరకు శంకర్‌పల్లి వెల్లకూడదని మొయినాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయం వెనుకాల ఉన్న పరీక్ష కేంద్రానికి రావాలని అన్నారు, విద్యార్థుల యొక్క హాల్‌టిక్కెట్‌లలో ఏవైనా తప్పిదములు తండ్రి, పేరు గాని, ఇంటిపేరుగాని తప్పుగా ఉంటే వాటికి సంబంధించిన సర్టిఫికెట్‌లను జతచేసి తీసుకోని రావాలని ప్రిన్సిపాల్ విజయమ్మ సూచించారు,

### శాసనమండలి పిటీషన్ కమిటీలో కసిరెడ్డికి స్థానం

**ఆమనగల్లు, ఏప్రిల్20, ప్రభాతవార్త:** తెలంగాణ శాసనమండలి పిటీషన్ కమిటీలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డికి స్థానం లభించింది. నల్గురు సభ్యులు కల్గిన కమిటీ చైర్మన్‌కి మండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్‌తో పాటు మరో ముగ్గురిని కమిటీ సభ్యులుగా ప్రభుత్వం నియమించింది. దీనిలోభాగంగా ఎమ్మెల్సీ కసిరెడ్డినారాయణరెడ్డి కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు.


శాసనమండలి చైర్మన్ గుత్తాతో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

## కుల,మతాలకు అతీతంగా సిఎం కెసిఆర్ పాలన

**-కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి**


తుర్కపల్లిలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, పలువురు నాయకులు, ముస్లీం సోదరులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
కుల, మతాలకు అతీతంగ తెలంగాణలో సిఎం కెసిఆర్ పాలన కొనసాగుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. రంజాన్ సందర్బంగా ప్రార్ధనలు చేసి ముస్లీంలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగను పురస్కరించుకుని పేదలకు బట్టలు కూడ పంపిణీ చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు, మతాలకు ప్రాధాన్యత ఇస్తుందని సమపాలన కొనసాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీకోఆప్షన్‌సభ్యులు జహీర్, ఉపసర్పంచు యూసుఫ్‌బాబ, నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్, పలువురు ముస్లీం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో 2.8కెజిల గంజాయి పట్టివేత

**-విక్రయిస్తున్న ఇద్దరు నిందితుల రిమాండ్**


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్, పాల్గొన్న ఎస్ఐ రవికుమార్

**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మహారాష్ట్రకు చెందిన ఇద్దరి నిందితుల నుంచి 2.8కెజిల గంజాయిని పట్టుకుని వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం గంజాయి అమ్ముతున్న నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 19న సాయంత్రం 4.30గంటల సమయంలో ఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగ నల్సార్ చౌరస్తా రోడ్డు దగ్గరలో ఇద్దరు వ్యక్తులు ఒక బ్యాగ్ వేసుకుని పోలీసులను చూసి భయపడి పక్కకు వెళ్తుండగ వారిపై అనుమానం వచ్చి వారిద్దరిని పట్టుకోవటం జరిగిందన్నారు. వారిని విచారించగ హరీశ్ పరోధి(22), పలాష్ సంజయ్ సాల్వే (23)గ గుర్తించినట్లు తెలిపారు. వీరు మహారాష్ట్రకు చెందిన చంద్రపూర్ వాసులని పోలీసులు వివరించారు. అయితే వారి బ్యాగ్‌ను తనిఖీ చేయగా అందులో సుమారు 2.8కెజిల గంజాయి ఉన్నట్లు వివరించారు. అయితే వీరు హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నారని, వారికి వచ్చే జీతం అవసరాలకు సరిపోకపోవటంతో చంద్రపూర్‌లో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర కొంత కొంత కొనుగోలు చేసి దాన్ని మాధాపూర్ ఏరియా చుట్టూ పక్కల ప్రాంతాలలో, హైదరాబాద్ నగర శివారు శామీర్‌పేట ఏరియాలోనూ అమ్ముతున్నారని పోలీసుల విచారణలో తేలినట్లు తెలిపారు. వారు చంద్రపూర్ గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర సుమారు 2.8కెజిల గంజాయిని ఆ ఇద్దరు నిందితులు కొనుగోలు చేసి ఆ గంజాయిని శామీర్‌పేట ఏరియాలో అమ్మటం కోసం ఈ నెల 19వ తేదీన శామీర్‌పేట్‌కు వచ్చినట్లు తెలిపారని అన్నారు. దీంతో ఆ ఇద్దరి నిందితుల నుంచి ఆ 2.8కెజిల గంజాయిని, రెండు సెలఫోన్లను వారి నుంచి సీజ్ చేసినట్లు, ఆ ఇద్దరి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ రహదారి భూసేకరణకు సహకరించాలి

**-చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి**

**చేవెళ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నాలుగులేన్‌ల రహదారి విస్తరణ పనులకు భూసేకరణకు ప్రజాప్రతినిధులు సహకరించాలని చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. గురువారం కొంగరకలాన్‌లనోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరిష్ అద్యక్షతన భూసేకరణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా చేవెళ్ల ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు లైన్‌ల రోడ్డు నిర్మాణ పనులకు 80 శాతం భూసేకరణ పూర్తియిందని, ఇంకా మిగిలిన 20 శాతం భూసేకణ మాత్రమే మిగిలి ఉందని, భూసేకరణ జరిగిన ప్రాంతంలో రోడ్డు విస్తణరణ పనులు వేగవంతం చేయాలన్నారు. మే ఒకటవ తేది నుండి పనులను ప్రారంభించాలని అదేశించారు. రోడ్డు పనులు వెగవంతంగా చేపడుతున్నామన్నారు. జాతీయ రహదారిలో భూములుకోల్పోతున్న రైతులకు నష్టపరిహారం అందజేస్తామన్నారు. భూమి యజమానులకు నోటీసులను జారీ చేశామన్నారు. ఈ కార్యాక్రమంలో కలెక్టర్ హరిష్, చేవెళ్ల అర్డిఓ వేణుమాదవరావు, చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి, సర్పంచులు వెంకటేశంగుప్తా, బీమయ్య, మోహన్‌న్‌రెడ్డి, అమరేందర్‌గౌడ్, రమేష్‌గౌడ్, శివారెడ్డి, లక్ష్మి నర్సింలు, చేవెళ్ల డిప్యూటి తహసీల్దార్ రాజశేఖర్, అర్ఐ రాజేష్ జాతీయ రహదారి అథారిటీ సంస్థ అధికారులు, మెగా ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గోన్నారు.


రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న ఎంపి రంజీత్‌రెడ్డి, కలెక్టర్ హరిష్

### సైబర్ బెదిరింపులపై అవగాహన కల్పించిన పోలీసులు


ఇంజనీరింగ్ విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిసిపి అనురాధ

**కీసర, ఏప్రిల్20, ప్రభాతవార్త:** సైబర్ స్టాకింగ్, సైబర్ బెదిరింపు, ట్రేడింగ్ సైబర్ లపై కీసర పోలీసులు మండలంలోని చీర్యాల గ్రామంలోని గీతాంజలి కళాశాలలో ఇంజనీరింగ్ 2వ, 3వ సంవత్సరం విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిసిపి అనురాధ మాట్లాడుతూ బాలికలకు తమకు తాము విశ్వాసం కలిగిఉండాలన్నారు. మొబైల్, సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంలను ఉపయోగిస్తున్నప్పుడు భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ స్టాకింగ్, సైబర్ బెదిరింపులను నివారించడానికి సోషల్ మీడియాతో పాటు సాదారణ జీవితంలో వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని ఆమే సూచించారు. ఆన్‌లైన్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఎక్కువ మంది బాధితుల సైబర్ స్టాకర్‌ల బారిలో పడుతున్నారని పునరుద్ఘాటించారు. దీన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా దొంగలు, మోసగాళ్ల బాధితులను వేధించడం, బ్లాక్‌మెయిల్ చేయడం లూటీ చేయడం వంటివి చేస్తున్నారన్నారు. ఉజ్వల భవిష్యత్తును నిర్దానించడానికి మెబైల్ ఫోన్‌లు, డిజిటల్ టెక్నాలజీని తెలివిగా ఉపయోగించుకోవాలని ఆమే సూచించారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగినప్పుడు వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. అపరిచిత వ్యక్తులకు షేర్ చేయవద్దని, ఫిషింగ్ లింకులను క్లిక్ చేయవద్దని ఆమే విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కెఎస్‌సి కో ఆర్డినేటర్ శివప్రసాద్, గీతాంజలి ప్రిన్సిపల్ రవీందర్‌రెడ్డి, ఏసిపి మల్కాజిగిరి వెంకటేషం, ఏసిపి సైబర్ క్రైం కిరణ్ కుమార్, సిఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక
### - వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్



ఈద్గా అభివృద్ధికి విరాళం అందజేస్తున్న వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్

**కడ్తాల్,ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కడ్తాల్ వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంబిఎ గార్డెన్‌లో బుధవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పేదలకు పండ్లు తినిపించి పవిత్ర షబ్ ఎ ఖదర్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కడ్తాల్ ఈద్గా అభివృద్ధికి ఒక లక్ష రూపాయలు విరాళం ముస్లిం కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్ నాయక్, ఎంపిపి కమ్లి మొత్యానాయక్, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా,సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, నరెందర్‌రెడ్డి, నాయకులు, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, జహంగీర్ అలీ, మసీద్ కమిటి అధ్యక్షుడు రవూఫ్ ఉపాధ్యక్షుడు జావిద్, ఆపిఫ్ అలీ,ఇర్షాద్, ఇమామ్, జహీరుద్దిన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం కమి టి సభ్యులు, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్‌ను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపిపి



ఎదులాబాద్‌లో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
ప్రజలు ఎదుర్కొంటున్న కరెంట్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని వినాయకనగర్, నిర్మల్‌నగర్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపిపి కొబ్బరికాయలు కొట్టి ట్రాన్స్‌ఫార్మర్‌ను అందుబాటులోకి తెచ్చారు. గతంలో లోఓల్టేజీ సమస్యతో ఎలక్ట్రికల్ ఉపకరాలను కాలిపోవడంతో ప్రజలకు ఆర్థికంగా నష్టం జరిగిందని అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించామని ఇకమీదగా కరెంట్ లోఓల్టేజీ సమస్య ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా కాలనీవాసులు ఎంపిపి, సర్పంచ్‌లను శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కాలేరు సురేశ్, వార్డుసభ్యులు బెలే సురేశ్, అంజమ్మ, నాయకులు భాస్కర్ గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, నర్సింగ్, చందు, మల్లు, అంజన్, శ్రీకాంత్, ప్రవీణ్‌రెడ్డి, హరికృష్ణ, మహేందర్, మోహన్‌రెడ్డి, రఘు, రాములు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు బస్‌పాస్‌ల అందజేత



వికలాంగులకు బస్‌పాస్‌లను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
వికలాంగులకు చేయూత నిచ్చేందుకు ప్రతిఒక్కరూ చొరవ చూపాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం ఆమె వికలాంగులకు బస్‌పాస్‌లను అందజేశారు. ఇక్కడ వికలాంగుల కోసం ప్రత్యేకంగా బస్‌పాస్ జారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఘట్‌కేసర్‌లోని వికలాం గుల సౌకర్యార్థం బస్‌పాస్‌లను ఇచ్చేందుకు ఆర్టీసీ ఏర్పాటు చేసిందని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా 20 మంది వికలాంగులకు చైర్‌పర్సన్ ఉచిత బస్‌పాస్‌లను కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిల చేతుల మీదు గా పంపిణీ చేశారు. రూ.50ల రుసుముతో సంవత్సరానికి చెల్లుబాటు అయ్యే పాస్‌లను వికలాంగులకు జారీ చేశారని తెలి పారు. వికలాంగులు దూరప్రాంతాలకు వెళ్లేందుకు పాస్ లేక ఇ బ్బందులు పడేవారని అధికారులతో మాట్లాడి ఇక్కడ అంద జేసేలా కృషి చేశామని తెలిపారు. ఆర్టీసీ అధికారి నరేందర్, మున్సిపల్ బ్రాండ్‌ఆంబాసిటర్ ఎండి.సిరాజుద్దిన్ పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పోటీపరీక్షల పుస్తకాలు అందజేత

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ శాఖ గ్రంథాలయానికి కందకట్ల మాధవరెడ్డి విజ్ఞాన, పోటీపరీక్షల పుస్తకాలను అందజేశారు. గ్రంథపాలకు ని విజ్ఞప్తి మేరకు గురువారం ఆయన వివిధ రకాల తెలుగు, ఇంగ్లీష్ మీడియమ్ పుస్తకాలను హైదరాబాద్ నగరంలో కొను గోలు చేసి లైబ్రరీకి ఇచ్చారు. టిఎస్‌పిఎస్‌సీ గ్రూప్స్, పోటీ పరీక్షలు, విజ్ఞాన సంబంధమైన రూ.8 వేల విలువైన పుస్తకా లను మాధవరెడ్డి వితరణ చేశారు. గ్రంథాలయంలో అవసర మైన పుస్తకాలు అందుబాటులో లేక చదువుకోవడానికి పాఠకు లు, నిరుద్యోగులు ఇబ్బందులు పడుతుండగా ఆయన స్పం దించి మూడు విడతలుగా పుస్తకాలను అందజేశారు. భార తదేశ, తెలంగాణ రాష్ట్ర ఎకానమీ, పాలిటీ, చరిత్ర, జనరల్ సైన్స్, అంతర్జాతీయ కార్మిక చట్టాలు, అకౌంటెన్సీ, పాత ప్రశ్నాపత్రాల పుస్తకాలను అందించారు. ఈసందర్భంగా మాధవరెడ్డిని పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బేతాల నర్సింగ్‌రావు, మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్‌రావు, సొసైటీ డైరక్టర్ జిల్లాల పోచిరెడ్డి, నాయకులు బర్ల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న మాధవరెడ్డి

# ముస్లింలకు ఇఫ్తార్ విందు



.కొర్రెములలో ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన బీఆర్ఎస్ నాయకుడు ఎరుకల దుర్గారాజు గౌడ్ తదితరులు.



అవుశాపూర్‌లో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తదితరులు.



.శామీర్‌పేటలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్, తదితరులు

**కొర్రెములలో....**
**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** హిందు ముస్లీంల పండుగలు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని బీఆర్ఎస్ నాయకుడు ఎరుకల దుర్గారాజు గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో గురువారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లీంలకు విందు ఏర్పాటు చేయడం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ముస్లీం నాయకులకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు గుమ్మడివెల్లి బాస్కర్, పర్నాటి బాబు, నాయకులు కోళ్ల యాదగిరి, మన్యం, మైనారిటీ సెల్ నాయకులు మహ్మద్ జమీల్, పాషా, జావిద్ వజీర్, గులాం రసూల్ తదితరులున్నారు.

**అవుశాపూర్‌లో...**
రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా ఆదరిస్తుందని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో గురువారం షానూర్ బాబా దర్గాలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ పర్వదీనం సందర్భంగా ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. అంతకు ముందు ప్రభుత్వం అందజేసిన రంజాన్ కానుకలను ముస్లీంలకు కొండల్ రెడ్డి పంపిణీ చేశారు. హిందు ముస్లీంల ఐక్యతతోనే సమాజ ప్రగతి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు బంధు సభ్యుడు దొంకెని బిక్షపతి గౌడ్, పన్నాల ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పి. రమేశ్, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, కె. దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కంచర్ల వెంకట్ రెడ్డి, ముస్లీం నాయకులు పర్వేజ్, హాశం, నిస్సార్, సుబాన్, యకూబ్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

**పోచారం:** పోచారం మున్సిపల్‌లోని యంనంపేట్‌లో గురువారం రంజాన్ సందర్భంగా ముస్లీం సోదరులకు చైర్మన్ బి. కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అందజేసిన కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ అర్ర సురేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నర్రి కాశయ్య, బొక్కా బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

**శామీర్‌పేట గ్రామంలో...**
**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** రంజాన్ పండుగ సందర్భంగ శామీర్‌పేట గ్రామంలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ నివాసంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. బుధవారం సాయంత్రం శామీర్‌పేటలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఎండి అఫ్జల్‌ఖాన్ నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు సోదరభావాన్ని పెంపొందిస్తుందని మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు నర్ల రమేశ్‌యాదవ్, సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, మండల బిఆర్ఎస్ నాయకులు డి.బాబు, వంగ వెంకట్‌రెడ్డి, ఎండి నిసార్‌ఆహ్మద్ ఖాన్, వంగ నర్సింహ్మారెడ్డి, వార్డుసభ్యులు ఉప్పలయ్య, నవీన్, నాయకులు బి.రవీందర్, బి.వెంకటేశ, ఎన్.అంజనేయులు, బి.చందర్‌గౌడ్, శ్రీనివాస్, అజ్మత్, టి.కుమార్, అశ్వాపూర్ నాయకులు నజీర్, మమ్మద్‌ఖాన్, ఆదం తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను అతిక్రమిస్తున్న శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలపై కేసు నమోదు చేయాలి: ఏబీవీపీ



యంనంపేట్ శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల నిబంధనలకు ఉల్లఘించి నడుపుతున్నారని కళాశాల ఆవరణలో ఏబీవీపీ విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
ఎటువంటి అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహించడం, పరీక్షలు నిర్వహించడాన్ని నిరసిస్తూ ఏబీవీపీ విద్యార్థులు గురువారం యంనంపేట్‌లోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం యూనివర్శిటీకి అనుమతి రాకుండానే అనుమతి ఉంది అంటూ ఆడ్మిషన్లు స్వీకరించడం విద్యార్థులను మోసగించడమేనని అన్నారు. యూనివర్శిటీకి అనుమతి రాకుండానే అనుమతి ఉందంటూ తరగతులతో పాటు పరీక్షలు నిర్వహించడాన్ని నిరసిస్తూ కళాశాల వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లోకి దూసుకెళ్లి నిలదీశారు. అనుమతులు లేకుండానే యూనివర్శిటీకి అనుమతి వచ్చిందంటూ విద్యార్థులను మోసగిస్తున్న శ్రీనిధి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్, అఖిల్, సచిన్, భాను, వినయ్, ఉమేశ్, సుశాంత్, శివ, రవితేజ, విక్రమ్, పవన్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,ఏప్రిల్20,ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా నిలుస్తుందని,అన్ని వర్గాల ఆర్ధిక భరోసాను కల్పిస్తుందని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన భార్గవికి సీఎం రిలీఫ్ ఫండ్ 40 వేల రూపాయల చెక్కును మున్సిపల్ కార్యాలయంలో అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,మాజీ వార్డు సభ్యులు సాయినాథ్‌గౌడ్,నాయకులు నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తా



నాగారం మున్సిపల్ 7వ వార్డు శివసాయినగర్ కాలనీలో విద్యుత్ వైర్లను వేయిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు

**కీసర,ఏప్రిల్20,ప్రభాతవార్త:**
నాగారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు శివసాయినగర్ కాలనీలో విద్యుత్ సమస్యలు లేకుండా చూస్తానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు అన్నారు. గురువారం విద్యుత్ ఏఈతో మాట్లాడి కాలనీలోని స్థంబాలకు కొత్త కరెంటు వైర్లను దగ్గరుండి వేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కరెంటు వైర్లు వేయించినందుకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరకులు పంపిణీ

**మేడ్చల్, ఏప్రిల్ 20. ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు సైతం పండుగలను సంతోషంగా జరుపుకుంటున్నారని మేడ్చల్ మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో గురువారం 53 ముస్లిం కుటుంబాలకు మాజీ ఎంపిపి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ పేద ప్రజల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. అదే విదంగా పండుగలకు కూడ కానుకలు అందించడంతో పేదల పండుగలను సంతోషంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెంటమ్మ, మాజీ సర్పంచ్ జగన్‌రెడ్డి, వార్డు సభ్యులు గణేష్ యాదవ్, సుదర్శన్‌రెడ్డి, మీనా రాము, జ్యోతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగవరం గ్రామంలో :** ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని శ్రీరంగవరం సర్పంచ్ విజయనందరెడ్డి, జడ్పిటిసి శైలజ అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో ముస్లిం సోదరులక రంజాన్ పండుగ కానుకలను సర్పంచ్ పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనె ఎక్కడా లేని విదంగా పండుగలకు కానుకలను అందజేస్తూ సీఎం కేసీఆర్ పేద ప్రజల మన్ననలను పొందుతున్నారని అన్నారు. అన్ని మతాల ప్రజలు పండుగలను సంతోషంగా జరుపుకునే విదంగా దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలకు బట్టలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రంజాన్ పండుగకు ముస్లిం సోదరులకు ప్రభుత్వం అందిస్తున్న కానుకలతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రకాష్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న మాజీ ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి

## వెంకటయ్యకు సామాజిక సేవకు గుర్తింపుగా దళితరత్న అవార్డు



పూడూరు మండలం దేవనోనిగూడలో దళితరత్న అవార్డు గ్రహిత వెంకటయ్యను సన్మానిస్తున్న నాయకులు

**పూడూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** సామాజిక సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించిన దళితరత్న అవార్డు పూడూరు మండల వాసిని వరించింది.మండలం పరిధిలోని దేవనోనిగూడ గ్రామానికి చెందిన ఎ వెంకటయ్య మండల సమాచార హక్కు చట్టం కన్వీనర్‌గా,ప్రజా సేవలో భాగంగా విద్యా, వైద్యం, సామాజిక రంగంలో ప్రజలను చైతన్య వంతులను చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డులకు ఎంపికయ్యారు.ఈ మేరకు ఈ నెల 14వతేదీన అంబేద్కర్ జయింతి సందర్భంగా రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వ సాంఘీక సంక్షేమశాఖ నుండి దళితరత్న అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా ఆవార్డు గ్రహిత వెంకటయ్య, మాట్లాడుతూ తాను ఈ అవార్డును అందుకోవడం చాలా సంతోషమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం దళితరత్న అవార్డు గ్రహిత దేవనోనిగూడెం వెంకటయ్య దంపతులను వారి నివాసంలో పలువురు మండల నాయకులు శాలవా,పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మానవహక్కుల కమీషన్ జిల్లా సభ్యులు రఫి,తిర్మల్‌రావు.ఖలీల్,ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

### గ్రామాభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తా : సర్పంచ్

**పూడూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
గ్రామాభివృద్ధికి తనవంతు సహాకారాన్ని అందిస్తానని సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య పేర్కొన్నారు.తన సొంత ఆర్థిక సహాయం రూ.30వేలతో గురువారం పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో గల ఈద్గాముందు సిసిరోడ్డును వేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీం సోదరులు ప్రార్థనలు చేసేందుకు ప్రతి సంవత్సరం ఈద్గాకు వస్తుంటారని వివరించారు.అయితే ఇక్కడ పిచ్చిమొక్కలు ఉండడంవల్ల ప్రార్థనలు చేసేందుకు ఇబ్బంది పడుతారనే ఉద్దేశంతో తాను సొంతనిధులతో సిసి కాంక్రెట్‌ను వేయించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటయ్య,గ్రామస్తులు ఉమ్మర్,బాలు,రాము పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి బలవన్మరణం

**మొయినాబాద్, ఏప్రీల్ 20, ప్రభాతవార్త :** ఏవరో గుర్తుతెలియని వ్యక్తులు డోర్‌ను నాక్‌చేయడంతో భయాందోళనకు గురై, బెడ్‌రూమ్‌లోకి వెళ్లి ఉరివేసుకోని ఓ వ్యక్తి బలన్మరణం చెందిన సంఘటన మొయినాబాద్ పలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సురంగల్ గ్రామానికి చెందిన మాల మల్లమ్మ, యొక్క భర్త రామక్రిష్ణ (40) తండ్రి వెంకట్ రాములు, వృత్తి ఎలక్ట్రీషన్, గ్రామం వట్టెం, బుచ్చినపల్లి మండల, నాగర్‌కర్నూల్ జిల్లా కు చెందిన వ్యక్తి కులం పద్మశాలీ, 2013వ సంవత్సరంలో మండలానికి చెందిన మల్లమ్మను ప్రేమ వివాహం చేసుకున్నాడు, 2018లో బ్రతుకుదెరువుకోసం మండలానికి వచ్చి చిల్కూర్ రెవెన్యూలో గల ఇంద్రారెడ్డికాలనీలో బ్లాక్ నెం 5 లో ఉంటు జీవనం సాగిస్తున్నారు, గురువారం ఉదయం 7 గంటల సమయంలో ఎవరో కొంత మంది వ్యక్తులు వచ్చి డోర్ కొట్టగా వారిసిని కిటికిలో నుండి చూసి భయపడి బెర్‌రూమ్‌కి పోయి ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని బలన్మరణం చెందాడు, ఆయన భార్య మల్లమ్మ ఇచ్చిన పిర్యాదు ఆధారంగా మా ఆయన రామక్రిష్ణకు ఇందిరా అనే ఆవిడతో అక్రమ సంబందం పెట్టుకున్నాడని, ఆమే కనిపించడంలేదని తిమ్మాజీపేట లో కేసు అయింది, వారు ఇందిరా కనిపించడం లేదని తెలుసుకోవడం కోసం మా ఇంటికి రావడంతో వారిని చూసి ఉరివేసుకోని చనిపోయినట్లు మృతుడి భార్య పోలీసులకు పిర్యాదుచేశారు, ఇట్టివిషయం పై పోలీసులు కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి

**వికారాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్సు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన వికారాబాద్ పోలిస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఈ సంఘటన సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ధారూరు మండలం ఎబ్బనూరు గ్రా మానికి చెందిన శ్రీనివాస్(32) అతని ఆటో నడుపుతూ జీవనం కొన సాగించేవాడు. దీనిలో భాగంగా గురువారం మధ్యాహ్నం వికారాబాద్ నుంచి స్వగ్రామానికి టీఎస్07 యూ 5350 నెంబరు గల ఆటోలో వెళ్తుండగా, ఎస్ఏపీ కళాశాల వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న తాండూరు డిపోకు చెందిన ఏపీ 20 జడ్ 0052 నెంబరు గల ఆర్టీసీ బస్సు అతి వేగంతో వచ్చి శ్రీనివాస్ ఆటోను ఢీకొట్టింది. దీంతో శ్రీని వాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటోలో ఇతర ప్రయాణికులు లేక పోవడంతో మరింత ప్రమాదం తప్పిందని పోలీసులు పేర్కొన్నారు. మృతిడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు.

### -రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేసిన వడ్ల నందు

రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్న వడ్ల నందు ఫౌండేషన్ వ్యవ స్థాపకులు నందు సంఘటన స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం తక్షన సహాయంగా రూ.10 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రభుత్వ పరంగా మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

### రోగులకు అనుగుణంగా సేవలు అందించడమే లక్ష్యం

ఏప్రిల్20,ప్రభాతవార్త : గ్లెన్ మార్క్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఆవిష్కరణ ఆధారిత,అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్స్ కంపెనీ,ఇప్పుడు ఈ సంస్థ శ్వాసకోశ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు బాగా శ్వాస తీసుకోవడానికి వారి లక్షణాలను మరింత సమర్థవంతంగా తగ్గించడానికి సహాయపడ్డాయి.అలోక్ మాలిక్ మాట్లాడుతూ...రోగులకు మార్కెట్‌లో అప్పటివరకు లేని మందులను అందించాలనే లక్ష్యానికి అనుగుణంగా నడుచుకుంటున్నామని వెల్లడించారు.

## లబ్ధిదారులకు రంజాన్ కానుకల పంపిణీ



చౌదరిగూడలో ముస్లీం లబ్ధిదారులకు కానుకలు అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్, వార్డుసభ్యులు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం రంజాన్ సందర్భంగా 50 మంది లబ్ధిదారులకు రంజాన్ తోఫాలను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. సర్పంచ్ బైరు రమాదేవి, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, వార్డుసభ్యులు ముస్లీం మహిళలకు కానుకలను అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామకార్యదర్శి గౌతమి, మాజీ సర్పంచ్ బైరు రాములు గౌడ్, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, రడమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, కొంగరి శంకర్‌గౌడ్, పులకంటి సంయుక్త, కోఆప్షన్‌సభ్యులు ఎ.వెంకటేశ్, మాజీ వార్డుసభ్యులు పసులాది నర్సింగ్‌రావు, నాయకులు పాలడుగు సందీప్‌రెడ్డి, కుర్ర వేనాండ్‌గౌడ్, బిలకంటి దావిద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌సీనగర్‌లో రంజాన్ కానుకల పంపిణీ

**ఘట్‌కేసర్ మున్సిపల్‌లో...**
అన్ని మతాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ సర్కారు పనిచేస్తుందని ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎన్ఎఫ్‌సీనగర్ బొక్కోనిగూడ చౌరస్తాలో గురువారం సాయంత్రం రంజాన్ సందర్భంగా పది మంది లబ్ధిదారులకు ఆమె రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని రంజాన్ కానుకలు, షాదీముభారక్, మైనారిటీ కార్పొరేషన్ల ఋణాలు, విద్యాఋణాలు, విదేశీ విద్య తదితర కార్యక్రమాలను అమలు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెదబోయిన వెంకటేశ్, మాజీ వార్డుసభ్యులు బొక్క జంగారెడ్డి, మీసాల సుధాకర్‌రావు, నాయకులు ఆకుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి దోహదపడే పరిశోధనలు చేయాలి




ఏయూలో పిహెచ్‌డి ఓరియెంటేషన్ డేలో మాట్లాడుతున్న ఉపకులపతి రామచంద్రం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
సామాజిక అభివృద్ధికి ఉపకరించే పరిశోధనలపై దృష్టిసారించాలని ఏయూ ఉపకులపతి ఎస్.రామచంద్రం అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డీ విద్యార్థులకు ఓరియెంటేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏయూ వీసీ రామచంద్రం విచ్చేసి మాట్లాడుతూ పిహెచ్‌డీ విద్యార్థులు విజయ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అవసరమైన వనరులు, సహకారం అందిస్తూ మార్గదర్శకంగా యాజమాన్యం నిలుస్తుందన్నారు. విద్యార్థులు నూతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి సమాజాన్ని పట్టిపడీస్తున్న సమస్యల పరిష్కారానికి పరిశోధనలు మార్గనిర్దేశంగా నిలవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడ్మిషన్స్ డైరక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాస్‌రావు, రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎస్.సతీష్‌కుమారన్, సిహెచ్‌డీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ తుమ్మ, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటా ద్రిటౌన్‌షిప్‌కాలనీలో గురువారం లబ్దిదారుకి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆమె అందజేశారు. చౌదరిగూడ అనుబంధ గ్రామం మక్తాకు చెందిన జయంతి ఇటీవల అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా ఆర్థికసాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకుంది. ఈమేరకు సీఎం ఆర్ఎఫ్ నుంచి రూ.30,000లు మంజూరు కావడంతో సర్పంచ్ రమాదేవి చేతుల మీదుగా లబ్దిదారు జయంతికి సంబంధించిన చెక్కును అంజేశారు. మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, గ్రామ బీఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి జేమ్స్, నాయకులు విఘ్నేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**షాద్‌నగర్, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త) :**
ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో నేడు 220/132/33 కేవీ సబ్‌స్టేషన్ నందు అదేవిధంగా బాలానగర్ సబ్‌స్టేషన్ల నందు మరమ్మతులు నిర్వహించనుండటంతో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరయం ఏర్పాడుతుందని ఫరూఖ్‌నగర్ విద్యుత్ శాఖ ఏఈ గురువారం ఒక ప్రకటనతో తెలిపారు. మండలంలోని రాయికల్, గంట్లవెల్లి, విఠ్యాల, బూర్గుల, చించోడ్, కిషన్‌నగర్, ఎలికట్ట, నాగులపల్లి, షాద్‌నగర్ పట్టణంలో విద్యుత్ అంతరాయం ఏర్పాడుతుందని, ఈ విషయాన్ని గమనించి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

### విద్యా సంబంధాలు మరింత బలోపేతం

శామీర్‌పేట ఏప్రిల్20,ప్రభాతవార్త : ఎడ్యుకేషన్ న్యూజిలాండ్ ఈ ఏడాది భారత దేశంలో నిర్వహించిన అతిపెద్ద కార్యక్రమాలలో ఒకటైన ఇండియా -న్యూజిలాండ్ ఎడ్యుకేషన్ వీక్ అనంతరం న్యూజిలాండ్ మరియు భారతదేశం మధ్య విద్యాసంబందాలు మరింత బలోపేతం కానున్నాయి.ఏప్రిల్17 నుంచి ప్రారంభమైన ఈ ఎడ్యుకేషన్ వీక్ ఆవిష్కరణ సంస్కృతి మార్పిడి సహకారాన్ని ప్రోత్సహించే పరిశోధనపై చర్యలను ప్రోత్సహిస్తుంది.వారం పాటు జరిగే కార్యక్రమాలలో న్యూజిలాండ్ మరియు భారతీయ సంస్థలు మరియు విద్యావేత్తలు మధ్య వరుస ఎంగేజ్‌మెంట్లు కొనసాగనున్నాయి.

## గ్రామీణ పల్లెల ప్రగతికి బాటలు

### -సిమెంట్ రోడ్డును ప్రారంభించిన సర్పంచ్



పిట్టెలగూడెంలో సిసి రోడ్డు ప్రారంభిస్తున్న సర్పంచ్

**నందిగామ ఏప్రిల్20,ప్రభాతవార్త :**
గ్రామాభివృద్ధే లక్ష్యంగా మారుమూల గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేసి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం నందిగామ మండలం నందిగామ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పిట్టెల గూడెం గ్రామంలో సిమెంట్ రోడ్డును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్ఆర్ఇజిఎస్,ఎమ్మెల్యే నిధులు,గ్రామపంచాయతీ నిధులతో సుమారు రూ.15లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.కాలనీలలో ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,వార్డు సభ్యుడు గంగి శెట్టి చెన్నయ్య,డైరెక్టర్లు రవి,దార సురేష్,మురళీ, నరేందర్,కుమార్,రాఘవేందర్,లింగం,ఎర్రగారి స్వామి,నర్సింహ్మారెడ్డి,శ్రీనివాస్,శివ్వగల్ల జంగయ్య,జాంగారి రాములు,తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఏప్రిల్20,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన తోటపల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి మృతి చెందాడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా బాధిత కుటుంబానికి అందజేశారు.అదే విధంగా సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రాము,రవి,లక్ష్మణ్, రాఘవేందర్,శ్రీను,జగన్,గోపాల్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,పాల్గొన్నారు.
**చెన్నారం గ్రామంలో :** మండల పరిధలోని చెన్నారం గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి వారి కుటుంబాని పరామర్శించి ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాములు,కార్యకర్తలు,నరసింహ,మహేష్, మల్లయ్య,రమేష్,పాపయ్య,కృష్ణయ్య,శ్రీశైలం,మల్లయ్య,రాములు,కృష్ణయ్య,శ్రీకాంత్ యాదవ్,వార్డు సభ్యుడు పెంటయ్య గౌడ్,రవి, యాద ^గిరి, గ్రామస్థులు,పాల్గొన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**తలకొండపల్లి ఏప్రిల్20,ప్రభాతవార్త :**
ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ మరియు కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.గ్రామంలోని 211మందికి ఉచిత బిపి,షుగర్ టెస్ట్లు చేసి వారికి మెరుగైన ఉచిత మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,ఎంపిటిసి,సునీతా సుదర్శన్ రెడ్డి,వార్డుమెంబరులు సోపరి శ్రీను,అంజయ్య,రవి రాములు,శేఖర్, భీమయ్య,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో ముస్లింలకు రంజాన్ తోఫా



ముస్లింలకు రంజాన్ తోఫాను అందజేస్తున్న శివకుమార్

**శంషాబాద్ ఏప్రిల్20,ప్రభాతవార్త :** ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో నెలరోజుల పాటు నిర్వహించే ఉపవాస దీక్షలు సందర్భంగా వారికి శంషాబాద్ హుడా కాలనీలో శివకుమార్ ముదిరాజ్ రంజాన్ తోఫాను అందజేశారు.నెల రోజులపాటు ఉపవాస దీక్షలు నిర్వహించి ఆకాశంలో నెలవంక కనిపించిన అనంతరం రంజాన్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.కాగా శివకుమార్ ముదిరాజ్ తన సొంత డబ్బులతో 50నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. హిందూ ముస్లింలు కలిసిమెలిసి సోదరభావంతో జీవించాలని ఆయన సూచించారు.

## ప్రతి ఒక్కరూ తమ బ్లడ్ గ్రూప్ ఏమిటో తెలుసుకోవాలి

### - మడపతి పరమేశ్వరి

**శంషాబాద్ ఏప్రిల్20,ప్రభాతవార్త :**
ప్రతి విద్యార్థి విద్యార్థినీలు తమ రక్తం ఏ గ్రూపుకు చెందినది అనే విషయాన్ని తెలుసుకొని ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నదని త్రినేత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ మడపతి పరమేశ్వరి అన్నారు.శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆర్బినగర్లో ఉన్న సెంట్ సావియో పాఠశాలలో రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి బ్లడ్ గ్రూప్ నమూనా సేకరించే శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో విద్యార్థినీ విద్యార్థుల రక్త నమూనాలను సేకరించి వారి రక్తం ఏ గ్రూపునకు చెందినదో వారికి వివరించారు. బ్లడ్ గ్రూప్ తెలిసి ఉండడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆకస్మాత్తుగా జరిగే ప్రమాదాల సమయంలో బ్లడ్ గ్రూప్ తెలిసి ఉంటే ఆస్పత్రిలో చికిత్స చేయడానికి మరింత సౌకర్యంగా ఉంటుందని వివరించారు.వివిధ సమయాల్లో బ్లడ్ గ్రూప్తో ఎంత అవసరం ఉంటుందని ప్రతి విద్యార్థి దీనిని తమ ఐడి కార్డుతో పాటు జత చేసుకుని ఉంచాలని మడపతి పరమేశ్వరి సూచించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భీమ్ రెడ్డి,ట్రస్ట్ సభ్యులు కాలనీవాసులు,పాల్గొన్నారు.



శిబిరంలో విద్యార్థుల నమూనాలను సేకరిస్తున్న దృశ్యం

# కల్వకుర్తి కంచుకోటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దాం

### -యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల రవికాంత్‌గౌడ్



ఆమనగల్లులో జరిగిన సంఘీభావ సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్

**ఆమనగల్లు, ఏప్రిల్20, ప్రభాతవార్త:**
వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసేందుకు సంసిద్ధుడై ఉండాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల రవికాంత్‌గౌడ్ అన్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజాసమస్యలపై పోరాడడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ పనితీరును ఎప్పటికప్పుడూ ఎండగట్టి ప్రజలను చైతన్యం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధి పార్టీ స్వప్రయోజనాలను ప్రక్కకు పెట్టి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన విషయాన్ని ప్రజలలోకి తీసుకువెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐసిసి నేత, కాంగ్రెస్‌పార్టీ స్టార్ రాహుల్‌గాంధి చేపట్టిన హత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమానికి సంఘీభావంగా ఆమనగల్లు పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సంఘీభావ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి యువజన కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున హాజరైనారు, ఈసంధర్భంగా పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై పార్టీ జెండాలను చేతబట్టి బైక్ ర్యాలీతో యువజన కాంగ్రెస్ సందడి చేసింది. అనంతరం పట్టణంలోని మానస గార్డెన్స్‌లో హాత్ సే హాత్ జోడో యాత్ర సంఘీభావ ప్రత్యేక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ కార్యకర్తలకు పార్టీ నిర్మాణంలో దశదిశ నిర్దేశం చేయడమే కాకుండా రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అసమర్థ పాలనతో రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆయన విమర్శించారు. శతాబ్ద చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ అనేక ఆటుపోట్లను ఎదుర్కుందని, అయినా ప్రజా విశ్వాసంతో తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని రవికాంత్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ సర్వతోముఖాభివృద్ధికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. దేశంలోని ఎన్డిఏ, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాల నియంత్రుత్వ, అరాచకపాలనతో ప్రజలు విసిగెత్తిపోయారని, ఆ ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలలో తీసుకువెళ్ళాలని రవికాంత్‌గౌడ్ అన్నారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీకి కంచుకోటని, అన్ని మండలాలలో పార్టీకి బలమైన క్యాడర్ ఉందని దానిని కాపాడుకునేందుకు పార్టీ శ్రేణులు శాయశక్తుల పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంలో యువజన కాంగ్రెస్ ప్రణాళికబద్దంగా క్రియాశీలకంతో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామాలలో పార్టీనీ ఉత్తేజపరిచే కార్యక్రమాలు ముందు ముందు మరిన్ని చేపడుతామని రవికాంత్‌గౌడ్ చెప్పారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బిచ్యానాయక్, రేవంత్ మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ, జహంగీర్‌బాబా, మండలాల అధ్యక్షులు హీరాసింగ్, దళపతి, రాజు, శాబుద్దిన్, ఫరీద్, రమేశ్, కృష్ణానాయక్, అజీమ్, అబ్దుల్, రాజేశ్, ఇమ్రాన్, భానుకిరణ్, వస్పుల శ్రీకాంత్, రాఘవేందర్, రాజేందర్‌గౌడ్, అలీమ్, రఘు, సత్యం, రవి, కిరణ్, నర్సింహ్మాచారి, మహేశ్ యాదవ్, శ్రీకాంత్, నాని, నరేష్, చింటూ, నరేష్, వెంకటేశ్‌చారి, భాస్కర్, రమేశ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ చేయడం ద్వారా మనిషి ప్రాణాలు నిలబడుతాయి : జడ్పీటీసీ విశాల శ్రవణ్‌రెడ్డి



సీపీఆర్ చేసి చూపిస్తున్న జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి

**షాద్‌నగర్, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త) :**
మనిషి జీవితంలో గుండెపోటు ఎప్పుడు ఎవరికి వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, ఇలాంటి సమయాల్లో సీపీఆర్ చేస్తే మనిషి ప్రాణాలు నిలబడుతాయని, ప్రతి ఒక్కరు సీపీఆర్ చేయడం నేర్చుకోవాలని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సీపీఆర్ పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా పరిషత్ మహిళ శిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం చైర్మన్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా సీపీఆర్ చేసే విధానాన్ని చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీపీఆర్ చేయడం ద్వార సాటి మనిషి ప్రాణాలు కాపాడగలుగుతామని, అత్యవసర సమయంలో ఎంతగానో ఉపయోగపడుతాదని అన్నారు. చాలా మంది గుండె జబ్బులపై సరియైన అవగాహన లేక హఠాత్‌గా మరణిస్తున్నారని ఆ సమయంలో పక్కన ఉన్నవారు ఈ సీపీఆర్ చేస్తే మనిషి ప్రాణాలు నిలబడుతాయని అన్నారు. నేటి పరిస్థితుల్లో సీపీఆర్ చికిత్సను ప్రతి ఒక్కరు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆమె వివరించారు. నేర్చుకున్న ప్రతి ఒక్కరు మరికొంత మందికి ఈ సీపీఆర్‌పై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట సర్పంచి వెంకట్‌రెడ్డి, మండల వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, వైద్యుతు, వైద్యాధికారులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, మండలానికి సంబంధించిన వివిధ విభాగాల ఉద్యోగస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**తలకొండపల్లి ఏప్రిల్20,ప్రభాతవార్త :** ముస్లింలకు పవిత్రమైన పండుగ రంజాన్ పండుగ అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎక్స్‌కూటీవ్ మెంబర్ సుంకిరెడినడ వరప్రసాద్ రెడ్డి,గ్రామస్తులు ఎండి అజీమ్ సిరాజ్, పాషా సమీర్,ఎండి గౌస్ అన్వర్ మక్బూల్ ,గౌస్ ,జాంగిర్,సలీం బబ్లు,శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

**బిఎన్‌రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో....**
**యాచారం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక అని సీఐ లింగయ్య అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం సీఐ, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ ముస్లి సోదరులతో అలయ్ బలయ్ తీసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ లింగయ్య మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని శాంతి భద్రతల నడుమ జరుపుకోవాలని కోరారు. హిందూ ముస్లిం తేడా లేకుండా మనమందరం సోదరభావంతో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమలో ఎస్ఐలు ప్రసాద్, వెంకట్‌నారాయణ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొంగళ్ల జోగిరెడ్డి, సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, వార్డు సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

**వీరన్నపేట గ్రామంలో.....**
**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 20,(ప్రభాతవార్త):** కుల మతాలకతీతంగ రంజాన్ పండుగను సంతషాల మద్య జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామంలో సర్పంచ్ కుమారుడు సలీమ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా గ్రామం లోని మజీద్‌లో ఏర్పాటు చేసిన ప్రార్థన కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లిం లకు ముందస్తు రంజాన శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు నెల రోజు లు ఉపవాస దీక్షలు చేసి ఎంతో పవిత్రంగ రంజాన్ పండుగను జరుపు కుంటా రని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, కృష్ణారెడ్డి, బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు ధామోదర్, మోహన్, నవీన్‌గౌడ్, శివకుమార్, నరేందర్, పాపయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్, ముస్లిం మత పెద్దలు

## కొలతల ప్రకారం పనులు చేయాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 20,(ప్రభాతవార్త):**
గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చేగిరెడ్డి ఘనాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పనులు చేస్తే ప్రభుత్వం రోజుకు రూ. 272ల కూలీ చెల్లిస్తుందని ఆయన పెర్కోన్నారు. అలాగె ఒక కుటుంబానికి సంవత్సరంలో వంద రోజులు పని కల్పిస్తుందని ఆయన పెర్కోన్నారు. కూలీలు. రైతులు తమ పొలాల్లో ఉపాధి హామీ పథకం ద్వార ఉచితంగ భూ అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలను సెర్పు ఉద్యోగులుగా గుర్తించాలి

### -సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

**చేవెళ్ల, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
విఓఏ లను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా సహయ కార్యదర్శి దేవేందర్ అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో విఓఏలు సమ్మె చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహయ కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ స్దాయిలో విఓఏలు అతి తక్కువవ వేతనంతో పని చేస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. పనికి తగిన గుర్తింపు వేతనం ఇవ్వడంలేదన్నారు.ప్రభుత్వం స్పందించి విఓఏలను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని లేకుంటే పెద్ద ఎత్తున అందోళన ఉదృతం చేస్తామన్నారు.ఉద్యోగ భద్రత కల్పించి పది లక్షల బీమా సౌకర్యాం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో విఓఏసంఘం నాయకులు చంద్రశేఖర్, సునీత, జ్యోతి తదతరులు పాల్గోన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న విఓఏలు

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -ఎంపీపీ కొప్పు సుకన్య భాషా



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కొప్పు సుకన్య భాషా

**యాచారం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాషా పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రణాళికలో భాగంగా మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో స్వచ్ఛ గడ్డమల్లయ్యగూడ ప్రణాళిక తయారుకు గాను ఇంటింటికి తిరుగుతూ మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఇంటికి రెండు గుంతల మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, ప్రతి ఇల్లు తడి,పొడి చెత్త వేరు చేసి గ్రామపంచాయితీ సిబ్బందికి ఇవ్వాలన్నారు. ప్రతి ఇంటిలో రోజు వారీ వాడే నీరు డ్రైనేజిలో కలవకుండా వారి ఇంటి ఇంకు డు గుంతలోకి, పెరటిలోకి మళ్లించాలన్నారు. ఈ విధంగా చేయడం ద్వారా మురికి బయటకు రాకుండా ఉండడంతో పాటు భూగర్భ జలాలు పెంచుటకు పెరటిలోకి మళ్లించడం ద్వారా ఇంటి అవసరానికి ఉపయోగపడే పూలు, పండ్లు, కూరగాయలు ప ండించుకోవచ్చని ఈ పద్ధతిని గ్రే వాటర్ నిర్వహణ అంటారని తెలిపారు. ప్లాస్టిక్ నిర్వహణలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో తయారు అయిన కవర్లను నిషేధించాలని తెలియజేశారు.



**శంకర్‌పల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో శంకర్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్నింటి శశికాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత



ఆమనగల్లులో పర్వతాలుకు చెక్కును అందజేస్తున్న పత్యానాయక్

**ఆమనగల్లు, ఏప్రిల్20, ప్రభాతవార్త:**
ఆమగనల్లు పట్టణంలోని 15వవార్డుకు చెందిన ముక్కెరి పర్వతాలుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేసింది. జిల్లా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్ నేనావత్ పత్యానాయక్ గురువారం పర్వతాలుకు రూ. 23వేల విలువ గల చెక్కును అందజేశారు. కాగా పర్వతాలు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నగరంలోని ఒప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకున్నారు. ఆర్థిక సహాయం అభ్యర్థిస్తూ స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జి పెట్టుకోగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆర్థిక సహాయం అందజేసింది. ఈమేరకు పత్యానాయక్ చెక్కును అందజేసిన పత్యానాయక్ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తుందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని చెప్పారు. కాగా చెక్కును అందుకున్న పర్వతాలు స్థానిక నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ శ్రేణులు చుక్క నిరంజన్‌గౌడ్, జయరాంనాయక్, ఎంగలి రఘు, టి. రామకృష్ణ, రాములు యాదవ్, గుత్తి బాలస్వామి, మల్లేశ్‌నాయక్, వడ్డె వెంకటేశ్, రమేశ్‌నాయక్, రమేశ్‌నాయక్, మద్దూరి ఆనంద్, శ్రీనునాయక్, ప్రవీణ్‌నాయక్, శ్రీనునాయక్, గణేశ్‌నాయక్ ఉన్నారు.

### ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

**ఆమనగల్లు, ఏప్రిల్20, ప్రభాతవార్త:** విజన్ విధానాన్ని అవలంభించి ప్రపంచ దేశాలను తెలుగు గడ్డ వైపు మరల్చిన దార్శిక పాలనధ్యక్షుడు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడని కల్వకుర్తి నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ అన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని చరిత్రలో నిలిచిపోయేలా చంద్రబాబునాయుడు ఆదర్శవంతమైన పాలన అందించాడని ఆయన కొనియాడారు. గురువారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి జన్మదినం వేడుకలను ఆమనగల్లు పట్టణంలో టీడీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ అండేకర్ యాదిలాల్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తా సమీపంలో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి తమ అధినేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులకు పాలు, పండ్లు పంపిణి చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసంధర్భంగా యాదిలాల్ నారా చంద్రబాబునాయుడి పాలన విధానంపై ప్రశంసల జల్లు కురిపిస్తూ కొనియాడారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పర్వతరెడ్డి, వజ్రలింగం, తిమ్మయ్య, ఖాజా, సతీష్, బాలయ్య, లక్ష్మమోజీ, భాస్కర్, గుండ్రాతి కుమార్‌గౌడ్, పూసలి వెంకటేశ్, సతీష్, చలిచీమల పెంటయ్య తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు అండగా నిలబడుదాం

### -ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణి చేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, ఏప్రిల్20, ప్రభాతవార్త:**
వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులను నిరుత్సాహానికి గురి చేయకుండా సకలులు అండగా నిలబడాలని స్థానిక ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అంగవైకల్యం ఎప్పటికీ శాపంగా మారకూడదని, వారిలో ప్రతిభ పాటవాలను వెలికితీసి వెన్నంటి ప్రోత్సహిస్తే తప్పకుండా రాణిస్తారని ఆయన ఉద్ఘాటించారు. బ్రిలియంట్ విద్యా సంస్థల సౌజన్యంతో ఆధిశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40మంది వికలాంగులకు 13.50లక్షల విలువైన వీల్ చైర్లను పంపిణి చేసింది. పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వికలాంగులకు అందజేశారు. ఈసంధర్భంగా స్వచ్ఛంధ సంస్థలు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఆసరా ఫింఛన్లను అందజేసి వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కార్యక్రమాలలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాల్ పశువుల సంతకు మూడెకరాల భూమికి ఎమ్మెల్యే సానుకూల స్పందన



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మాల్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు

**యాచారం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
పశువుల సంతకు భూమి కావాలని కోరగానే ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి స్పందించినట్లు సర్పంచ్ పడకంటి కవిత శేఖర్‌గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని మాల్ గ్రామానికి చెందిన సర్పంచ్ కవిత శేఖర్‌గౌడ్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గ్రామంలో పశువుల సంత కోసం మూడు ఎకరాల భూమిని, తాగు నీరు, నీటి సంపు నిర్మాణం కోసం వినతిపత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధవి గోపాల్, మాజీ సర్పంచ్ పద్మ జహంగీర్, కల్లూరు శివ, వేముల శ్రీకాంత్, సిద్దగోని యాదయ్య, దేరంగుల కృష్ణ, అండేకర్ రవి, గిరి గాలయ్య, మాదండి ప్రశాంత్, మధుగోని రమేష్, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### పలువురు నాయకులు బిజెపిలో చేరిక

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండలంలోని మహారాజ్‌పేట్, టంగటూర్ గ్రామాల్లో గురువారం పలువురు బీజేపీలో ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తులసిరామ్ విజయ్‌కుమార్, శ ంకర్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షులు బి.రాములుగౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. మహారాజ్‌పేట్ మాజీ ఉపసర్పంచ్ తొండ రవి, టంగటూర్ గ్రామానికి చెందిన చంటి అప్ప, మణివర్ధన్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, సిహెచ్ కుమార్, కె.ప్రశాంత్, శివకుమార్, అఖిల్, కె.బాలు బీజేపిలో చేరారు. ఈకార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షులు బొల్లారం శశికాంత్‌రెడ్డి, నాయకులు బద్దం రాఘవేందర్‌రెడ్డి, బద్ధం బుచ్చిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



బీజేపీలో చేరుతున్న నాయకులు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్‌డిఓ



ధారూర్ ఏప్రిల్20,ప్రభాతవార్త :
మండలంలోని నాగసముద్రం గ్రామంలో మహాత్మా గాంధీ జాయతీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను డిఆర్డిఎ ,పిడి కృష్ణన్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఉపాధి కూలీల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకుంటూ,సరైన కొలతలతో పనులు చేయాలని ,ఎండదెబ్బ తగలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపివో సురేష్,మండల ఉపాధి హామీ పథకం ఈసి రమేష్,పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ ,టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ నాయుడు,ఉపాధి కూలీలు,పాల్గొన్నారు.

## కలప అక్రమ రవాణా..లారీ సీజ్

ధారూర్ ఏప్రిల్20,ప్రభాతవార్త :
అక్రమంగా కలపను తరలిస్తున్న లారీని పోలీసులు సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న కలప లారీని (ఏపి 12 యు8445) పోలీసులు ధారూర్ మండలంలోని అంపల్లి చౌరస్తా వద్ద పట్టుకున్నారు.ఎస్ఐ సంతోష్ కుమార్ లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాడు.

## సిఎంఆర్ రైసు నిర్ణీత గడువులోపు డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి



ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
సిఎంఆర్ రైసును నిర్ణీత గడువులోపు డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,రైస్ మిల్లర్లకు సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్‌తో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యాసంగి ఖరీఫ్ సీజనల్ సంబంధించిన బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు, ఎఫ్‌సిఐకి సంబంధించి నిర్ణీత సమయంలోపు చేరవేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం సేకరణకు రైస్ మిల్లర్ల వద్ద గన్నీ బ్యాగులు కొరత ఉందని అదేవిధంగా ఎఫ్‌సిఐకి చేరాల్సిన బియ్యం విషయంలో మినహాయింపుపై అదనపు కలెక్టర్ తీసుకురాగా ఉన్నత అధికారుల తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ విమల,జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తాతో పాటు రైస్ మిల్లర్ల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త
మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు 73వ జన్మదిన వేడుకలను కొడంగల్‌లో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.గురువారం స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో టీడీపీ జిల్లా కార్యదర్శి తలారీశేఖర్ అద్వర్యంలో ఆ పార్టీ నాయకులు కేక్ కటిచేసి పండ్లు,స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల గుండెల్లో చిరస్దాయిగా నిలిచిపోతాయన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు డికె.రాములు, ఆశప్ప, శాంత్‌కుమార్, బిచ్చప్ప, అచ్చుతారెడ్డి, నయ్యాంభాయ్, చంద్రమౌళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల ఆర్ఐని సస్పెండ్ చేసిన కలెక్టర్

తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండల ఆర్ఐ భాగ్యలక్ష్మిని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఆర్ఐ భాగ్యలక్ష్మి లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై స్పందించిన జిల్లా కలెక్టర్ గురువారం అమెను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## గొర్రెల యూనిట్ కోసం దరఖాస్తు చేసుకోండి



గొర్రెల యూనిట్‌పై అవగాహన కల్పిస్తున్న రాచన్న

మర్పల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త :
ప్రభుత్వం రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తుందని రొండో విడత గొర్రెల యూనిట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ మర్పల్లి సహాయ సంచారకులు డాక్టర్ విజెయలక్ష్మి అన్నారు మర్పల్లి మండలంలోని కోటమర్పల్లిలో గురువారం నాడు గొర్రె లబ్దిదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ గొర్రెల యూనిట్ 20 గొర్రెలు ఒక గొర్రె పోతుతో మొత్తం 21 గొర్రెలకు లక్ష75 వేల రూపాయలు అవుతాయని సబ్బిడి పోను లబ్ది దారుడు 43750 రూపాయలు డిడి చెల్లించాలని అవి జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ అవుతాయని తెలిపారు తర్వత లబ్ది దారుని ఫోన్‌కు గొర్రెల యూనిట్‌కు సంబంధించిన సమాచారం వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర ప్రభు రమేష్ నాయకులు రాచన్న మల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## దాతలకు సన్మానం

శంకర్‌పల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త : శంకర్‌పల్లి పట్టణంలో నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయంలో స్నానపు గదులు నిర్మించిన దాతలు గున్నాల కృష్ణారెడ్డి, బద్దం విష్ణువర్ధన్‌రెడ్డిలను దేవాలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి గురువారం వారిని సన్మానించారు. ఈసందర్బంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...నూతనంగా శంకర్‌పల్లి పట్టణంలో శ్రీఅయ్యప్ప దేవాలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఎందరో దాతలు దేవాలయానికి సహకరించిన దాతలకు అయ్యప్ప స్వామి దయ ఎల్లప్పుడు ఉంటుందన్నారన్నారు. ఈకార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు దండు మోహన్, మిర్యాల శ్రీనివాస్, అడ్వకేట్ విశ్వేశ్వర్, జూలకంటి పాండురంగారెడ్డి, కె.శ్రీనివాస్, నరసింహ, భరత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



దాతలను సన్మానిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

# రంజాన్ కిట్ల పంపిణీ

**కోట్‌పల్లి మండల కేంద్రంలో**
**కోట్‌పల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల కేంద్రంలో మతసామరస్యానికి రంజాన్ పండుగ ఒక ప్రతీక అని తెలంగాణ ప్రభుత్వం తరఫున తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్‌రెడ్డి గారి ఆదేశా ు ప్రకారం కోట్‌పల్లిలో గురువారం నాడు జామా మసీద్ దగ్గర మైనార్టీ సోదర సోదరీమణులకు రంజాన్ కిట్ల ు పంపిణీ మజీద్ కమిటీ మరియు సదర్ అన్వర్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉప్పరి మహేందర్ చేతుల మీదుగా రంజాన్ సోదరీ మణులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. పండుగ పూట ధనిక మరియు పేద అనే తారతమ్యం లేకుండా కొత్త బట్టలతో సంతోషమైన వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని పేదలకు ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగిందన్నారు. అందులో ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి సుశీల్‌కుమార్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు మున్సిపల్‌లో...**
**తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్‌లను పంపిణీ చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని మదీనా మసీదు ప్రాంతంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రంజాన్ పండగను అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. అదేవిదంగా అందరికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కోట్‌పల్లి మండల కేంద్రంలో సోదరీమణులకు రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్న మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్



రంజాన్ కిట్లను అందజేస్తున్న చైర్‌పర్సన్

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి : చైర్మన్ జయరాజ్



శామీర్‌పేట విద్యుత్ ఎడిఈ ఆఫీస్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) కార్యక్రమంలో చైర్‌పర్సన్ జయరాజ్‌కు ఫిర్యాదులు (వినతిపత్రం) అందజేసిన పలువురు సర్పంచులు,ఎంపిటిసిలు, రైతులు, వినియోగదారుల దృశ్యం

శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త
విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవటానికి వినియోగదారులు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్)ను సద్వినియోగం చేసుకోవాలని సిజిఆర్ఎఫ్-2 చైర్‌పర్సన్ జయరాజ్ సూచించారు. గురువారం శామీర్‌పేటలోని విద్యుత్ ఎడిఈ ఆఫీస్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) కార్యక్రమం జరిగింది. విద్యుత్ సమస్యలు తెలుపుకోవటానికి వేదిక ఏర్పాటు చేయటంతో వివిధ గ్రామాల నుంచి పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు సంఘాల వారు, విద్యుత్ వినియోగదారులు పాల్గొని విద్యుత్ సమస్యలను పరిష్కార వేదిక కమిటీకి ఫిర్యాదులు అందజేశారు. దీనిలో వినియోగదారుల నుంచి 34ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జయరాజ్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఉంటే నగరంలోని వెంగళరావునగర్‌లో ఉన్న సిజిఆర్ఎఫ్‌కు వివరంగా రాతపూర్వకంగ పూర్తి వివరాలతో తెలియజేయవచ్చని అన్నారు. విద్యుత్ సమస్యలు, విద్యుత్ బిల్లులోని సమస్యలు, కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణ లేదా జాప్యం, పేరు, బదిలీ, సర్వీసు కేటగిరి మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, బకాయిల చెల్లింపు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు, విద్యుత్ వినియోగదారుల సేవల పట్టిక (ఎన్ఓసి) అమలులో జాప్యం వంటి సమస్యలు, విద్యుత్ చట్టం, విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ వారి ఆదేశములకు లోబడి తగు విచారణ జరిపిన తరువాత పరిష్కరించబడుతుందని ఆయన వివరించారు. ఫిర్యాదు తెల్లకాగితంపై వ్రాసిపోస్టుద్వారా లేదా ఫ్యాక్స్ ద్వారా లేదా వ్యక్తిగతంగ పంపవచ్చని వివరించారు. ఫిర్యాదు చేయటానికి ఎటువంటి నమూనా లేదని, ఎటువంటి రుసుం కూడ చెల్లించవలసిన అవసరం లేదన్నారు. దీనికి వకీలు కూడ అవసరం లేదని వివరించారు. అయితే ఈ వేదికలో విద్యుత్ కనెక్షన్స్, స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్స్, మీటర్లు పలు సమస్యల గురించి ఫిర్యాదులు అందజేశారు. విద్యుత్ వినియోగదారుల సిజిఆర్ఎఫ్ వేదిక పనితీరును ఆయన వివరించారు. పలువురు ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొని సమస్యలపై ఫిర్యాదులు చేశారు. అయితే శామీర్‌పేటలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం వేదిక సమావేశం ఉన్నట్లు ముందస్తు సమాచారం లేదని చాలా మందికి తెలియదని పలువురు రైతులు బికెఎస్ నాయకులు పేర్కొన్నారు. దీనికి చైర్‌పర్సన్ స్పందిస్తూ ఫిర్యాదులు పంపితే చాలు అని సమస్యలు పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ జయరాజ్‌తో పాటు కమిటీ మెంబర్ టెక్నికల్ లలిత, మెంబర్ ఫైనాన్స్ కె.శోభారాణి, మెంబర్ ఇండిపెండెంట్ గజేందర్, డిఇ శ్రీనాథ్‌రెడ్డి, శామీర్‌పేట ఎడిఈ రమణారెడ్డి, ఎఇలు సురేందర్, శ్రీనివాస్‌గౌడ్, సబ్ఇంజనీర్లు యాదగిరి, శ్రీధర్, అధికారులు, సిబ్బంది, సర్పంచులు జామ్ రవి, నర్సింహ్మారెడ్డి, ఇస్తారి,ఎంపిటిసి జి.హన్మంత్‌రెడ్డి, బికెఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, రైతులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సత్వర న్యాయం కోసం న్యాయసలహా కేంద్రం : జిల్లా న్యాయమూర్తి సుదర్శన్

కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త
రైతులకు సత్వర న్యాయం కోసమే న్యాయ సలహ కేంద్రాలను ప్రారంబించడం జరిగిందని వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయమూర్తి కే.సుదర్శన్ అన్నారు.గురువారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంబించేందుకు విచ్చేసిన ఆయన రైతులకు పలు సలహాలు,సూచనలు అందించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వచ్చి వారి సమస్యలను తెలిపేందుకు ఇబ్బందులు పడుతున్నారని సత్వర న్యాయం జరిగేందుకు సలహా కేంద్రాలు ఎంతో దోహదపడుతాయన్నారు.తెలంగాణా రాష్ట్రంలో మొట్టమొదట ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బొమ్మెంగత కొద్ది రోజుల క్రితమే ప్రారంబించడం జరిగిందన్నారు.వికారాబాద్ జిల్లాలో మొట్టమొదటి వ్యవసాయ న్యాయ సలహ కేంద్రం పర్సాపూర్‌లో ప్రారంబించడం జరిగిందన్నారు.కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణీ ఏలాగో గ్రామీణ ప్రాంతాల్లో రైతువేదికల్లో ఈ న్యాయసలహ కేంద్రం అదేవిధంగా పనిచేస్తుందన్నారు.ఈ రైతు వేదికలో ఎరువులు,విత్తనాలు,పురుగు మందులకు సంభందించి నకిలీ వాటిని వాడి నష్టపోయిన రైతులు న్యాయం కోసం ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఇతర భూ సమస్యలు సైతం ఉంటే ఫిర్యాదు చేసుకునే వీలు ఉంటుందన్నారు.వాటిని జిల్లా న్యాయ స్దానం దృష్టికి తీసుకొని వస్తారని అన్నారు.ప్రస్తుతం ఏర్పాటు చేసిన న్యాయ సలహ కేంద్రంలో స్వచ్చంధ కార్యకర్తలను తమ ఫిర్యాదులను తీసుకొని జిల్లా స్దాయికి అందజేసేందుకు వారు ఉపయోగపడుతారని ఆయన వివరించారు.కార్యక్రమంలో వికారాబాద్ డివిజన్ న్యాయమూర్తి శీతల్,బార్ అసోసియోషన్ అధ్యక్షులు వెంకటయ్య,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ గ్రామ సర్పంచ్ సయ్యద్ అంజద్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి సుదర్శన్

## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీలు

షాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :
ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల సుందరీకరణ, ప్రహరీ గోడ ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి రూ.2లక్షలతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మించినందుకు అతన్ని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మరికొంత మంది బెంచీలు, గ్రీన్‌బోర్డు, పెయింటింగ్, ప్యానలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి పాఠశాలకు ఆర్థిక సహాయం చేసిన గ్రామస్థులను అభినందించారు. గ్రామంలో 5మంది విద్యార్థులు ఉన్న ఇప్పుడు 35 మంది విద్యార్థులను తయారు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్‌ను వారు అభినందించి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ జడల లక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో అనురాధ, ఎంఈవో శంకర్‌రాథోడ్, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ పార్వతమ్మ, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్దన్‌యాదవ్, మండల అధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి కృష్ణ, పీఆర్టీయూ నాయకులు యాదయ్య, బందయ్య, లక్ష్మణ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## సిఈఐఆర్ ద్వారా 24గంటలలో సెల్‌ఫోన్ ఆచూకి లభ్యం : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి




**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సీఈఐఆర్ వైబ్‌సైట్ ద్వారా జిల్లాలో మొదటి సెల్‌ఫోన్ ఆచూకి కొనుగోనడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దౌల్తాబాద్ గ్రామంలో డి .కషప్ప తండ్రి మల్కాప్ప రాత్రి సమయంలో తన సెల్ ఫోన్‌ను దగ్గర పెట్టుకొని తన ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి కషప్ప సెల్‌ఫోన్ చోరీ చేయడం జరిగింది ఈ విషయంపైన దౌల్తాబాద్ ఎస్ఐ రమేష్‌కు ఫీర్యాదు రాగా రమేష్ ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అట్టి సెల్ ఫోన్ వివరాలు సిఈఐఆర్ వెబ్ సైట్‌నందు నమోదు చేయడం జరిగింది.తరవాత సెల్‌పోన్‌పై సిఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేసి కేవలం 24గంటల లోపే సెల్ ఫోన్‌ను పట్టుకన్నారు.గురువారం జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్ చేతుల మీదుగా బాధితునికి అందించారు.కావున జిల్లా ప్రజలు తమ పడిపోయిన లేదా చోరీకి గురి అయిన సెల్ ఫోన్‌ల యొక్క వివరాలు తప్పనిసరిగా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని పోలీస్ అధికారులకు సంప్రదించాలని,సీఈఐఆర్ వెబ్‌సైట్ సమచారం అందరికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ,దౌల్తాబాద్ ఎస్‌హెచ్ఓ రమేష్, ఐటిటిసిటి విమెన్ సబ్ ఇన్స్‌పెక్టర్ శైలజ,ఐటిటిసిటి హెడ్ కానిస్టేబుల్ కేశవులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేటలోని ఆర్‌కే డిస్టలరీస్‌లో అగ్ని ప్రమాదం

**-ప్రమాదం జరిగినా బయటకు పొక్కనీయకుండా దాచిపెడుతున్న యాజమాన్యం**

మేడ్చల్, ఏప్రిల్ 20. ప్రభాతవార్త ః
ఎల్లంపేట గ్రామ పరిధిలోని ఆర్‌కే డిస్టలరీస్‌లో గురువారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికంగా బీరు కంపనీగా చెప్పుకునే ఇందులో గురువారం మధ్యాహ్నం సమయంలో కంపనీలో మంటలు అంటుకున్నాయి, తీవ్రంగా మంటలు అంటుకోవడంతో కంపనీలో పని చేస్తున్న కార్మికులు భయాందోళనకు గురై పలుగులు తీశారు. కంపనీలు ఎక్కువగా మహిళలు పని చేస్తుండటంతో తీవ్ర భయాందోళనకు గురైనట్లు తెలిపారు. కాగా కంపనీ యాజమాన్యం మాత్రం ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా జాగ్రత్త పడినట్లు తెలుస్తుంది. పోలీసులకు సమాచారం ఇచ్చిన యాజమాన్యం కేవలం పోలీసులను మాత్రమే అనుమతించి ఇతరులెవరిని అనుమతించపోవడం శోచనీయం, మద్యం తయారుచేసేందుకు గాను ఉపయోగించే ఆల్కహాల్ ఉండటంతో ఆల్కహాలిక్ ద్రవ్యం అగ్నికి గురై ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ఇక్కడ ప్రమాదం జరిగిఉండవచ్చుననే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విలేకనులను కూడ అనుమతించకపోవడంపై పలు అనామాలు వ్యక్తం అవుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అర్పి అదుపులోకి తెచ్చారు. సంఘటన స్థలాన్ని మేడ్చల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, సీఐ రాజశేఖర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. రాత్రి పొద్దుపోయే వరకు ఎలాంటి వివరాలు తెలుపలేదు.



కంపనీలు చెలరేగుతున్న మంటలు



మండలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

## స్వదేశీ చేనేత హస్తకళలను ఆదరించాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న**



చేనేత హస్త కళామేళాను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్.

తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:
పాశ్చాత్య సంస్కృతి వేళ్లానుకుంటున్న తరుణంలో స్వదేశీ చేనేత, హస్తకళలను ప్రతి ఒక్కరు ఆదరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న అన్నారు. తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్త కళామేళాను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోచంపల్లి, కళంకారి డ్రెస్సులు, మంగళగిరి, ఉప్పాడ చీరలు, వరంగల్ టవల్స్, రాజస్తాన్, గద్వాల చీరలు, ఏటి కొప్పాక-కొండపల్లి కొయ్య బొమ్మలు, హైదరాబాద్ మంచి ముత్యాలు, ఖాదీ రెడీమేడ్ దుస్తులు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ప్రతి యేటా ఇక్కడ అమ్మకాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో నియమనిష్టలతో రోజుల తరబడి కష్టపడి తయారు చేస్తున్న హస్తకళలకు ప్రజలు ప్రోత్సహించాలని అన్నారు. స్వదేశీ చేనేత హస్తకళలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోయ రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవన నిర్మాణ స్థలాన్ని మార్చండి

**- మున్సిపల్ కమిషనర్‌కు కోఆప్షన్ సభ్యురాలు వినతి**



కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కోఆప్షన్ సభ్యురాలు ఉశ

**తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** తాండూరు మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో నిర్మించతలపెట్టిన అంగన్‌వాడి భవన నిర్మాణ స్థలాన్ని మార్చాలని బిఆర్ఎస్ పార్టీ కోఆప్షన్ సభ్యురాలు, మాజీ కౌన్సిలర్ బిడ్కర్ ఉశ, టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు బిడ్కర్ రఘులు గురువారం మున్సిపల్ కమిషనర్ శంకర్‌సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ.. గతంలో కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో గాంధీనగర్‌లోని కమ్యూనిటీ భవనం సమీపంలోని స్థలంలో మినీ ఫంక్షన్‌హాల్ నిర్మించేందకు తీర్మానం చేయడం జరిగిందని కమిషనర్‌కు వివరించారు. ప్రస్తుతం అదే స్థలంలో అంగన్‌వాడి భవనాన్ని నిర్మించడం తగదని అన్నారు. మినీ ఫంక్షన్ హాల్ నిర్మించేందకు తీర్మానం చేసిన స్థలంలో కాకుండా అంగన్‌వాడి భవన నిర్మాణాన్ని వేరే చోటికి మార్చాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్

తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :
తాండూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేశారు. ఈ మేరకు గురువారం తన రాజీనామ పత్రాన్ని వాట్సాప్ ద్వారా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి. రామ్మోహన్‌రెడ్డికి పంపించారు. గత మూడున్నర సంవత్సరాలుగా వార్డులో ఎలాంటి అభివృద్దిచేయలేదని, అంతేకాకుండా తాండూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్‌గా నియమించి తనను తొలగించారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై మనస్థాపానికి గురై రాజీనామ చేస్తున్నట్లు ప్రకటించారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లీం సోదరులు

కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త
ముస్లీం సోదరులు పవిత్రంగా కొలిచే రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మండల అద్యక్షులు తార్యానాయక్ అద్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామంలో గురువారం సాయంత్రం ఉపావాస దీక్షల ఉపశమనం సమయంలో వివిధ రకాల పండ్లు ఖర్జురాలు తదితర వాటితో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు నెలరోజుల పాటు కఠోర ఉపవాసదీక్షలతో అల్లాను ప్రార్దించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అద్యక్షులు అసీఫ్‌ఖాన్,పాండునాయక్,భీంరెడ్డి,ఎంపీటీసీ రాములు,గ్రామ కమిటీ అద్యక్షులు పాండు,వర్కింగ్ ప్రసిడెంట్ రాజు,సీనియర్ నాయకులు నర్సిములుతో పాటు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత,పరిశుభ్రత ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త
స్వచ్చతే లక్ష్యంగా పట్టణాల్లో పరిశుభ్రత పాటించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలను ప్రారంబించి విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.గురువారం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ,11వ వార్డుల్లో కమ్యూనిటీ మహిళా మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు జనాభ అవసరాలకు అనుగుణంగా మహిళల కోసం సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టామని,ఇందుకుగాను ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆయా మున్సిపాలిటీల్లో నిర్మాణాలను పూర్తి చేసిందన్నారు.అనంతరం వివిధ వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే సమస్యలపై ప్రజలను అడిగిఆ తెలుసుకున్నారు.ఏక్కడా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.అనంతరం బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్దుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్దులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చెర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి,వైస్‌చెర్మెన్ ఉషారాణి,మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్,రహెత్‌బేగం,సరోజలతో పాటు మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేకు వివరిస్తున్న కౌన్సిలర్,ప్రజలు